జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట
శుక్రవారం, మే 1, 2026 పేజీలు :6

# సోమశిలను టూరిజం హబ్‌గా తీర్చిదిద్దాలి

- ప్రకృతి సోయగాల కేంద్రంగా సోమశిలకు మరింత గుర్తింపు తెస్తాం
- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నాగర్ కర్నూల్ ఏప్రిల్ 30**
**(ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ కొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన సోమశిలను గురువారం స్వయంగా సందర్శించి అక్కడ కొనసాగుతున్న పర్యాటక అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సోమశిలలో అమలవుతున్న ఎకో టూరిజం ప్రాజెక్టులు, హేలీ టూరిజం, పర్యాటకులకు కల్పిస్తున్న సౌకర్యాలు, అలాగే 167కే జాతీయ రహదారిపై నిర్మాణంలో ఉన్న ఐకానిక్ కేబుల్ వంతెన పురోగతిపై సంబంధిత శాఖ అధికారులతో ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, సోమశిల వంటి ప్రకృతి సోయగాలు కలిగిన ప్రాంతాలను

# పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యం

**రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి**
**లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన మంత్రి**
**ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి**



**మక్తల్ , ఏప్రిల్ 30**
తెలంగాణలోని ప్రతి పేదవాడి సొంతింటి కలను నెరవేర్చడమే ప్రజా ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర క్రీడా, పాడిపరిశ్రమాభివృద్ధి, పశుసంవర్ధక శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ మున్సిపల్ పరిధిలోని కేశవనగర్ కర్రెమ్మ దేవాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇరవై మంది లబ్ధిదార్లకు ఇందిరమ్మ ఇండ్ల ప్రోసిడీంగ్ కాపీలను బికెఆర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణ రెడ్డి తోకలిసి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ

# లక్ష్యం పట్ల కట్టుబడి ఉంటే విజయం సులభం

**మహబూబ్‌నగర్ కలెక్టర్ ఖుష్బూ గుప్తా**
**మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఘన సన్మానం**



# సైబర్ మోసాలు - బాల్యం భద్రం పై అవగాహన

**అదనపు వనపర్తి జిల్లా కలెక్టర్ నర్సింగ్‌రావు**



## సోమశిలను టూరిజం హబ్‌గా

# తీర్చిదిద్దాలి



ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి పర్యాటకులకు మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దితే అవి రాష్ట్రానికి ప్రముఖ టూరిజం హబ్‌లుగా ఎదిగే అవకాశముందని తెలిపారు. పర్యాటక రంగ అభివృద్ధితో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ కూడా బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తే సోమశిల దేశవ్యాప్తంగా గుర్తింపు పొందే పర్యాటక కేంద్రంగా మారుతుందన్నారు.

జిల్లాలో పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పర్యాటకులకు సరికొత్త అనుభూతిని కలిగించేలా సోమశిల అభివృద్ధి పనులకు వేగం తీసుకురావాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నల్లమల కొండలు, కృష్ణమ్మ పరవళ్లు, శ్రీశైలం బ్యాక్‌వాటర్స్, అడవుల పచ్చదనం వంటి సహజ సౌందర్యాన్ని పర్యాటకులు ఆస్వాదించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు

రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు జిల్లాలో పర్యాటక ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని, అధికారులు కూడా అదే దిశగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సోమశిల ప్రాంతం ప్రకృతి అందాలతో ప్రసిద్ధి చెందిందని, ఎకో టూరిజం అభివృద్ధి ద్వారా ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటకులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. పర్యాటకులకు అవసరమైన ప్రాథమిక సదుపాయాలు, నివాస వసతులు, భద్రతా చర్యలు, పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచించారు. అలాగే సోమశిల వద్ద కృష్ణా నదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణంపై సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. 167కే జాతీయ రహదారిలో భాగంగా నిర్మిస్తున్న ఈ వంతెన పూర్తయితే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య రవాణా అనుసంధానం మరింత మెరుగుపడటమే కాకుండా, సోమశిల ప్రత్యేక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. రవాణా సౌలభ్యం పెరగడంతో పర్యాటకుల రాకపోకలు గణనీయంగా పెరిగే అవకాశముందని తెలిపారు.

పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు చిన్న వ్యాపారాలు కూడా అభివృద్ధి చెందుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లా ఆర్థిక ప్రగతికి పర్యాటక రంగం కీలక పాత్ర పోషిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి నాగర్‌కర్నూల్ జిల్లాను రాష్ట్రంలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ సూచించారు. జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్ జిల్లా టూరిజం అధికారి నరసింహ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

## లక్ష్యం పట్ల కట్టుబడి ఉంటే విజయం సులభం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

"నిర్దిష్టమైన లక్ష్యాన్ని మనసులో ఉంచుకుని కష్టపడి చదివితే గమ్యాన్ని చేరుకోవడం సులభం అవుతుంది" అని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులను అభినందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

గురువారం నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన కలెక్టర్, జిల్లాలోని పది మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు సాధించిన ప్రగతిని ప్రశంసించారు. ఫలితాల ముఖ్యాంశాలు: జిల్లాలోని 10 మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల నుండి 558 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా, 543 మంది (97 శాతం) ఉత్తీర్ణులయ్యారు. జడ్చర్ల గర్ల్స్-1, మహబూబ్‌నగర్ గర్ల్స్-3 పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించాయి. ఇతర పాఠశాలల ఫలితాలు ఇలా ఉన్నాయి :

మహబూబ్‌నగర్ గర్ల్స్-2 -- 99%, గర్ల్స్-1 -- 97%, బాయ్స్-1 ఃృ 2 -- 96%, బాయ్స్-3 -- 95%.

విద్యార్థులకు ప్రోత్సాహం:

ప్రతి పాఠశాల నుండి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులను కలెక్టర్ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి ప్రత్యేకంగా సన్మానించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ముహమ్మద్ అబ్దుల్ ఖయ్యూమ్, ఆర్ఎల్‌సి, వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాలు - బాల్యం భద్రం పై అవగాహన

గద్వాల ఏప్రిల్ 30

జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమంలో భాగంగా మాహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, ఆధ్వర్యంలో ఈ రోజు గట్టు మండలం, గోర్లఖాన్ దొడ్డి గ్రామంలోని రైతు వేదికలో సైబర్ నేరాలు, పిల్లల భద్రత, రక్షణ మరియు అనాథ పిల్లల సంరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి అదనపు జిల్లా కలెక్టర్ నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ చిన్న చిన్న కారణాలతో విద్యను మధ్యలో ఆపకూడదని, చదువే భవిష్యత్తుకు పునాది అని పేర్కొన్నారు. రాబోయే తరాలు బలంగా ఎదగాలంటే, దేశం అభివృద్ధి చెందాలంటే విద్య ఒక్కటే మార్గమని తెలిపారు.

అలాగే, బాలికలు ఎలాంటి అవాంఛనీయ ప్రభావాలకు, ఆకర్షణలకు లోనుకాకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రుల కష్టం వ్యర్థం చెయ్యరాదని కుటుంబానికి మంచి పేరు తీసుకురావాలని తెలిపారు. బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక నష్టాలు కలుగుతాయని, అలాంటి వివాహాలు నిర్వహించిన తల్లిదండ్రులు, బంధువులు, పురోహితులు, టెంట్ హౌస్ నిర్వాహకులు, సరఫరాదారులు, ఫోటోగ్రాఫర్లు మరియు సహకరించిన వారందరూ చట్టపరమైన చర్యలకు లోనై జైలు శిక్షను ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. బాల్య వివాహాల తో శారీరక, మానసిక ఎదుగుదల కుంటు పడుతుందని దీని ప్రభావం రాబోయే తరాల పైన, దేశ ఆర్థిక వ్యవస్థ పైన ప్రభావం చూపుతుందని అన్నారు, చరవాణి వినియోగాన్ని అవసరానికి తగిన విధంగా వాడడం వలన మోసాలను అరికట్టవచ్చని, ప్రలోభలకు దూరంగా ఉండాలని తెలిపారు. అనంతరం ప్రొజెక్టర్ ద్వారా బాలల సురక్షిత- అసురక్షిత పరిస్థితుల పైన, బాలల సంరక్షణ పై, దురలవాట్లను దరి చేయనీయకుండా ఉండడం, మొదలైన అంశాల పైన వీడియోస్ ప్రదర్శన నిర్వహించారు

అనాథ, నిరాధార మరియు విడిచిపెట్టబడిన పిల్లల వివరాలను సేకరించి, వారికి విద్యలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా మరియు శిశు అభివృద్ధి అధికారి సునంద, ఎంపీడీఓ చెన్నయ్య, డీసీపీఓ నరసింహ, ఎస్సై శేఖర్ గౌడ్, సర్పంచ్ స్వేత, పంచాయతీ కార్యదర్శి రవి, ఎంవీ ఫౌండేషన్ కోఆర్డినేటర్ కిరణ్, చైల్డ్ లైన్ సూపర్వైజర్ నవీన్ , హబ్ కోఆర్డినేటర్ సరోజ, గ్రామస్థులు మరియు బాలికలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

### పేదవాడి సొంతింటి కల నెరవేర్చడమే

# ప్రజా ప్రభుత్వం లక్ష్యం

ప్రస్తుతం మంజూరు అయిన ఇండ్లను పూర్తి చేస్తే ఆధనంగా మరిన్ని ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తానని తెలిపారు.

ప్రతి పేదవాడికి ప్రజాప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను నిర్మిస్తోందని అన్నారు. దశలవారీగా మక్తల్ నియోజకవర్గంలో ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేసి, కొత్త ఇళ్లను మంజూరు చేస్తామని ఆయన వెల్లడించారు. రాజకీయాలకతీతంగా ఇందిరమ్మ లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నామని అన్నారు.

ఇళ్ల మంజూరు పత్రాలను తీసుకున్న లబ్ధిదారులు వెంటనే ఇంటి నిర్మాణ పనులను ప్రారంభించాలని మంత్రి సూచించారు. ఇళ్ల నిర్మాణం కోసం అవసరమయ్యే ఇసుక, మొరం సరఫరాకు పోలీస్, రెవెన్యూ అధికారులు సహకరించాలని మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశించారు.

డబ్బుల విషయంలో ఆలస్యం కాకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నామని మంత్రి వాకిటి శ్రీహరి పేర్కొన్నారు.

మూడవ వార్డులో పురాతనమైన కర్రెమ్మ దేవాలయం ఉన్నా అమ్మవారి ఉత్సవాలు జరుపుకోవడానికి స్థలం లేక భక్తులు ఇబ్బంది పడుతున్నారన్నా విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లగా గుడి ముందు భాగంలో ఉన్న ఓ ఇంటిని



తన సొంత డబ్బులతో ఖరీదు చేసి గుడికి కానుకగా ఇస్తానని హామీ ఇచ్చారు. బాధితునికి స్థలం చూస్తే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేస్తానని వార్డు ప్రజలకు మంత్రి వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు.

ఇందిరమ్మ ఇంటి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మంత్రి శ్రీహరి........

మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని మూడవ వార్డు కేశవ నగర్ లో జుట్ల సరోజ ఆశప్ప నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుకల్లో మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పాల్గొన్నారు. లబ్ధిదారులతో కలిసి మంత్రి ఇంటి ప్రారంభోత్సవం చేయించారు. ఈ సందర్భంగా నూతన గృహప్రవేశం చేసిన దంపతులకు మంత్రి కొత్త బట్టలు పెట్టి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ వాకిటి మానస హన్మంతు, కౌన్సిలర్ మహేష్, మాజీ జడ్పిటిసి జి .లక్ష్మారెడ్డి ,మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గాయత్రి అనిల్ కుమార్ ,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పసుల రంజిత్ రెడ్డి, ఫయాజ్, మేదరి శ్రీనివాస్ ,కాంగ్రెస్ నాయకులు బోయ రవికుమార్, గోవర్ధన్ ,చెన్నయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాలకు చెందిన ఆణిముత్యాలకు అంబేద్కర్ యువజన సంఘం తరఫున ఘన సన్మానం

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి**

నారాయణపేట జిల్లా మద్దూరు మండలం మద్దూరు టౌన్ కి చెందిన ఇద్దరు అక్కచెల్లెళ్లు పూర్విక మరియు శుభప్రియ , అంబేద్కర్ ఆలోచన విధానాలను అనుసరించి ఎన్నో ఒడిదుడుకులు, ఎదుర్కొని తల్లిని కోల్పోయిన ఎంతో బాధను దిగమింగుతూ లక్ష్యం చేరేవరకు వెనుతిరగకుండా ౦౦౩ లో స్టేట్ 14 ర్యాంక్ నారాయణపేట జిల్లాలో టాపర్ గా పూర్విక(ఫస్ట్ ర్యాంక్), జిల్లా రేష్ట్ర ర్యాంక్ సాధించిన శుభప్రియ డబ్బులు గొప్ప కాదు జ్ఞానమే గొప్ప అని నిరూపించిన ఆణిముత్యలకు మద్దూరు టౌన్ అంబేద్కర్ యువజన సంఘం తరపున మనస్ఫూర్తిగా అభినందనలు తెలుపుతూ... సన్మాన కార్యక్రమం అనంతరం మద్దూరు మండల నాయకులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్నా ఆశయంలో తొలి అడుగు వేసిన బడుగు బలహీన వర్గాలు ఉన్నత శిఖరాలను అధిరోహించలన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి ఆశయాలకు మొదటి అడుగు వేసిన పూర్విక మరియు శుభప్రియ లకు



కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో సంజీవులు జై శ్రీను కృష్ణ వెంకటేష్ నరేష్ ఆంజనేయులు ధనరాజ్ అజయ్ రవి పాల్గొన్నారు

# నేడు మహబూబ్ నగర్ లో జాబ్ మేళా

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ఉమ్మడి జిల్లా స్థాయిలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి . హెచ్.ప్రియాంక గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మే 1వ తేదీన ఉదయం 9:00 గంటలకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని శిల్పారామంలో జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేళాలో నారాయణపేట, జిల్లా యువతతో పాటు మహబూబ్నగర్, గద్వాల నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాలకు చెందిన అభ్యర్థులు కూడా పాల్గొనవచ్చని తెలిపారు.ప్రభుత్వం 6 మార్చి 2026 నుండి 12 జూన్ 2026 వరకు నిర్వహిస్తున్న 99 రోజుల కార్యాచరణ ద్వారా గ్రామీణ స్థాయిలో అవగాహన పెంపొందించడం, యువజన మరియు క్రీడా అంశాల అమలును బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నదన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మే 18 నుండి 23 వరకు యువజన మరియు క్రీడలపై అవగాహన కల్పిస్తూ



వారోత్సవాలు నిర్వహించబడతాయన్నారు. ఈ జాబ్ మేళా ద్వారా ఆయా ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు మే 23వ తేదీన నియామక పత్రాలు అందజేయబడతాయన్నారు.

అర్హత కలిగిన జిల్లా యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కలెక్టర్ పేర్కొన్నారు.

# టాప్ యావరేజ్‌తో శ్రీచైతన్య బ్రాంచ్-3 సరికొత్త రికార్డు

**- ఉమ్మడి జిల్లాలో అగ్రస్థానంలో నిలిచిన పాఠశాల**

**-- విద్యార్థుల అద్భుత ప్రదర్శన**

మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) తెలంగాణ పదో తరగతి ఫలితాల్లో మహబూబ్‌నగర్‌లోని శ్రీచైతన్య స్కూల్ బ్రాంచ్-3 విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయభేరి మోగించారు. కేవలం వ్యక్తిగత టాప్ ర్యాంకులకే పరిమితం కాకుండా, పాఠశాల మొత్తం సగటు మార్కుల్లోనూ అగ్రస్థానంలో నిలిచి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే అత్యుత్తమ యావరేజ్ సాధించిన ఏకైక పాఠశాలగా సరికొత్త రికార్డు సృష్టించింది. బి. వరుణ్ తేజ్ గౌడ్ -- 592 మార్కులతో జిల్లా టాపర్‌గా నిలిచారు

లి నలుగురు విద్యార్థులు -- 589 మార్కులు సాధించారు

లి పాఠశాల సగటు -- 558 మార్కులు (ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమం), ఈ పరీక్షలకు హాజరైన మొత్తం 125 మంది విద్యార్థుల్లో 109 మంది 500కి పైగా మార్కులు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ ఘన విజయంపై పాఠశాల ఏజీఎం భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ మనోహర్, ఇన్‌చార్జ్ ఎం. శంకర్ హర్షం వ్యక్తం చేశారు. జిల్లా టాపర్‌గా నిలిచిన వరుణ్ తేజ్ గౌడ్‌తో పాటు



ఇతర ప్రతిభావంతులైన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను మిఠాయిలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మనోహర్ మాట్లాడుతూ, "కొద్ది మంది విద్యార్థులకే కాకుండా ప్రతి ఒక్కరూ మెరుగైన మార్కులు సాధించేలా ప్రణాళికాబద్ధంగా బోధన నిర్వహించాం. అందుకే మా బ్రాంచ్ యావరేజ్ 558గా నిలిచింది. ఉమ్మడి జిల్లాలోనే అత్యుత్తమ సగటు సాధించడం మాకు గర్వకారణం" అని తెలిపారు.

శ్రీచైతన్య విద్యార్థులు సాధించిన ఈ అద్భుత ఫలితాలపై జిల్లా వ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందానికి అభినందనలు తెలిపారు.



## వివాహ మహోత్సవానికి హరీష్ రావును ఆహ్వానించిన గ్రామ సర్పంచ్

వంగూర్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి) నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని డిండి చింతపల్లి గ్రామ సర్పంచ్ రామ్ భీష్మ వివాహ మహోత్సవానికి భారత రాష్ట్ర సమితి మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు నివాసంలో కలిసి పెళ్లికి ఆహ్వానిస్తూ పెళ్లి పత్రికను అందజేసిన బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోట్ల నరేందర్ రావు, కేటీఆర్ సమితి జిల్లా అధ్యక్షుడు అంకు సురేందర్, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మాడుగుల శేఖర్ పెళ్లికి ఆహ్వానించారు.

# గీతం పాఠశాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు సన్మానం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి బ్యూరో)**

మహబూబ్‌నగర్ నగరంలోని శేషాద్రి నగర్‌లో ఉన్న గీతం పాఠశాలలో పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సన్మానించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహిస్తూ నిర్వహించిన ఈ కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత పాల్గొని విజేతలకు శాలువాలు కప్పి, మిఠాయిలు అందజేసి అభినందించారు. విద్యార్థులు సాధించిన విజయాలు వారి భవిష్యత్తుకు బలమైన పునాది అవుతాయని, రాబోయే రోజుల్లో మరింత ఉన్నత శిఖరాలను అధిరోహించాలని అతిథులు ఆకాంక్షించారు. తమ తల్లిదండ్రులు, గురువులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.

# చలివేంద్రమును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:**

అలంపూర్ నియోజకవర్గంలో 20 చలివేంద్రాలను కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేయాలా ముందుగా ఎర్రవల్లి మండల కేంద్రంలో మానవపాడు, మండలంలో అలంపూర్ మండలంలో చౌరస్తా ఇంకా అనేక చోట్ల 20 చలివేంద్రాలను గురువారం ప్రారంభించిన అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఏఐసీసీ కార్యదర్శి సంపత్ కుమార్ అనంతరం ఆయన మాట్లాడుతూ, మానవ సేవే మాధవ సేవగా భావించి ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్టు సంపత్ కుమార్ తెలిపారు.ఈ చలివేంద్రాల వద్ద ఈ వేసవికాలం అంతా మజ్జిగ పంపిణీ ఉంటుందని ఎండ తాకిడి నుంచి ప్రజలు తమను తామురక్షించుకోవాల్సిందిగా వారికి సూచిస్తూ ప్రజా శ్రేయస్సుకు ప్రజాసేవకు ఎల్లవేళలా ముందుంటానని సంపత్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు. సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నారాయణపేటలో ముస్లిం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ

**నారాయణపేట ప్రతినిధి ఏప్రిల్ 30 ప్రజా జ్యోతి**

ఈ ప్రభుత్వం మీది ప్రజల అభివృద్ధి కొరకు ప్రభుత్వం పని చేస్తున్నదని తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబైదుల్లా కొత్వాల్ అన్నారు. గురువారం ఆయన నారాయణపేటలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. నారాయణపేట అసెంబ్లీ నియోజకవర్గంలో 550 కుట్టు మిషన్లు అర్హులైన మహిళలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉబైదుల్లా కొత్వాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తోందన్నారు. గత రెండేళ్లకు పైగా కాలంలో అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందించామని, రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని పథకాలు అమలు చేస్తామని తెలిపారు. పేద ముస్లిం మహిళల అభివృద్ధి కోసం కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్లు అందజేస్తున్నామని తెలిపారు. ఇంకా మిషన్లు అందని మహిళలకు కూడా త్వరలోనే అందజేస్తామని హామీ ఇచ్చారు. కార్పొరేషన్ ఆధ్వర్యంలో స్కిల్ డెవలప్‌మెంట్ కింద 18 కోర్సులు అందుబాటులో ఉన్నాయని, ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు విజయవంతంగా నడుస్తున్నాయని, ఇంటర్మీడియట్ మరియు ఎస్ఎస్‌సీ ఫలితాల్లో విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారని అభినందించారు. తమ పిల్లల మంచి భవిష్యత్తు కోసం టీఎంఆర్ఈఎస్ పాఠశాలలు, కళాశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ తరఫున విధవ మహిళలు, విడాకులు పొందిన మహిళల కోసం కూడా పథకాలు



ప్రారంభించామని, వాటిని వినియోగించుకోవాలని మహిళలకు పిలుపునిచ్చారు. తుర్కా కోష ద్వారా రూ.12 కోట్లతో జనరేటర్లు పంపిణీ చేస్తామని తెలిపారు. రేపు ఈ స్కూటర్ ద్వారా 3180 ఇస్తున్నామని, 500 మందికి విదేశీ విద్య కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి , మైనారిటీ అధికారి రషీద్ మైనార్టీ డిస్టిక్ ప్రెసిడెంట్ మైముద్ ఖురేషి, మహమ్మద్ గౌస్, సీనియర్ లీడర్ ఖజా సాబ్, దామరగిద్ద మండల సెక్రెటరీ మమ్మద్ ఖాజా, మరికల్ మండల్ ప్రెసిడెంట్ మహమ్మద్ రఫీ, నారాయణపేట మండల ప్రెసిడెంట్ కుతుబుద్దీన్, దామరగిద్ద మండల్ ప్రెసిడెంట్ అబ్దుల్ ఖదీర్, ధన్వాడ మండల్ ప్రెసిడెంట్ సర్ఫరాజ్ అన్సారి, సీనియర్ లీడర్ తదితరులు మాధవ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు....

# గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ సేవలు మరువలేనివి

**-అడిషనల్ కలెక్టర్ పదవి విరమణ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఘనంగా సన్మానించారు**

**-అడిషనల్ కలెక్టర్ పదవి విరమణ సందర్భంగా గద్వాల జిల్లా ప్రజలు నాయకులు భావోద్వేగానికి గురయ్యారు**

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:**

జోగులాంబ గద్వాల జిల్లా అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ పదవి విరమణ సందర్భంగా అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అడిషనల్ కలెక్టర్ ని సన్మానించడం జరిగింది. అనంతరం మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ, అడిషనల్ కలెక్టర్ లక్ష్మీనారాయణ యొక్క

తన సేవా కాలంలో గద్వాల జిల్లా అభివృద్ధి ప్రజా సమస్యల పరిష్కారంలో విశేష కృషి చేసినట్లు మాజీ ఎమ్మెల్యే ప్రశంసించారు. ప్రజలతో మమేకమై పనిచేసిన ఆయన విధానం అందరికీ ఆదర్శంగా నిలిచిందన్నారు. అడిషనల్ కలెక్టర్ యొక్క పదవి విరమణ సందర్భంగా చాలా మంది నాయకులు ప్రజలు భావోద్వేగానికి గురవుతున్నారు అని మీ సేవలు ఈ జిల్లా ప్రజలు నాయకులు ఎప్పుడూ మర్చిపోరని తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ, తనకు అందిన సహకారం వల్లే సేవలను సమర్థవంతంగా



అందించగలిగానని, జిల్లాపై తనకున్న అనుబంధం ఎప్పటికీ నిలిచివుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, జిల్లా కాంగ్రెస్ నాయకులు, తాలూకా కాంగ్రెస్ నాయకులు, ఆయా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఆయా గ్రామాల సర్పంచులు స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని లక్ష్మీనారాయణ కి శుభాకాంక్షలు తెలియజేశారు.

# వడ్డేపల్లిలో చలివేంద్రం ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్






**వడ్డేపల్లి ఏప్రిల్ 30(ప్రజాజ్యోతి):**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గంలో వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు ఉపశమనం కల్పించే చర్యల్లో భాగంగా వడ్డేపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో చలివేంద్రాన్ని అలంపూర్ మాజీ ఎమ్మెల్యే, ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ ఎస్.ఏ. సంపత్ కుమార్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 'సార్' ఫౌండేషన్ ఆధ్వర్యంలో వేసవి కాలం మొత్తం చలివేంద్రాల వద్ద మజ్జిగ పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజాసేవే ప్రధాన లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని, అలంపూర్ నియోజకవర్గం అంతటా దాదాపు 20కు పైగా చలివేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఎండ తీవ్రత నుంచి ప్రజలు తమను తాము రక్షించుకోవాలని సూచించిన ఆయన, ప్రజా శ్రేయస్సు కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శాంతినగర్ సీఐ శంకర్, ఎస్సై నాగ శేఖర్ రెడ్డి, అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప, వడ్డేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బంగారు రామకృష్ణారెడ్డి, కౌన్సిలర్ చిన్ని బాబు, ఎనుముల నాగరాజు, యోగి రెడ్డి, విశ్వనాథ రెడ్డి తదితర నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఐజ మున్సిపల్ నూతన కమిషనర్‌గా పి.చంద్రశేఖర రావు బాధ్యతలు స్వీకరణ

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:**



జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మున్సిపాలిటీలో నూతన కమిషనర్‌గా పి. చంద్రశేఖర రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది ఆయనకు ఘన స్వాగతం పలికారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం చంద్రశేఖర రావు మాట్లాడుతూ, పట్టణ అభివృద్ధి, పారిశుధ్యం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తానని తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. పట్టణంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయడంతో పాటు, ప్రజా సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశంలో కాంగ్రెస్ నేతలు హాజర్




**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఏప్రిల్ 30:**

కాంగ్రెస్ ప్రజాపాలన ప్రభుత్వంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో ఎర్రవల్లి మండలం సాసనులు గ్రామపంచాయతీలో నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎర్రవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అందెబోయిన్ వెంకటేష్ యాదవ్ ఇతర నాయకులతో కలిసి హాజరై లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నందుకు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో కార్యక్రమం కొనసాగగా, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏఎస్ఐ ఎం.డి అబ్దుల్ గఫార్ పదవీ విరమణ

**-సన్మానించిన అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు**

**నాగర్ కర్నూల్ :ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ పోలీస్ స్టేషన్‌లో ఏ.ఎస్ఐ గా విధులు నిర్వహిస్తున్న ఎం.డి.అబ్దుల్ గఫార్ గురువారం పదవీ విరమణ పొందిన సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు ఘనంగా సన్మానించారు. రిటైర్మెంట్ అనేది ప్రతి ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో అందరూ ఎదుర్కొనేదని రిటైర్మెంట్ తర్వాత పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో శేష జీవితాన్ని గడపాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులతో పాటు ఏవో కృష్ణయ్య, డిసిఆర్బి ఎస్ఐ రమేష్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై తాజుద్దీన్, జిల్లా పోలీస్ వెల్ఫేర్ సంఘం అధ్యక్షుడు ఏఎస్ఐ గుణవర్ధన్, సిబ్బంది పాల్గొన్నారు.



# అక్రిడిటేషన్ ప్రక్రియలో పారదర్శకతకు ప్రాధాన్యం

**– జిల్లా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం నిర్వహణ**



మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మహబూబ్‌నగర్ జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ తొలి సమావేశం జిల్లా కలెక్టర్ కుష్బూ గుప్తా అధ్యక్షతన కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల మేరకు అర్హులైన జర్నలిస్టులకు పారదర్శకంగా అక్రిడిటేషన్ కార్డులు జారీ చేయనున్నట్లు తెలిపారు. అక్రిడిటేషన్ ప్రక్రియను నిష్పక్షపాతంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా నిర్వహిస్తామని స్పష్టం చేశారు.సమాచార శాఖ సహాయ సంచాలకులు శ్రీనివాస్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ విధానం, మార్గదర్శకాలు మరియు భవిష్యత్ కార్యాచరణపై సభ్యులతో చర్చించారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టులకు కార్డులు జారీ చేసే విధానం, అర్హతలు మరియు పారదర్శకతపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.సమావేశం సానుకూల వాతావరణంలో సాగి విజయవంతంగా ముగిసింది. త్వరలోనే రెండో సమావేశం నిర్వహించి, అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డుల జారీపై తుది నిర్ణయాలు తీసుకోనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు ఉమామహేశ్వర రావు, ఎండి జాకీ, కే భాస్కర్ రావు, పి రవికుమార్, చింతకాయల వెంకటేష్, యాదిలాల్, భాస్కరాచారి, ఎన్ సతీష్ కుమార్ రెడ్డి, కాటం నాగరాజు గౌడ్, కే విజయ్ పాల్గొన్నారు.

# పెద్ద వార్వల్‌లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

**గండీడ్ ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

పెద్ద వార్వల్ గ్రామంలో నేడు రైతులకు ఊరట కలిగించే విధంగా వరి కొనుగోలు కేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ కేంద్రాన్ని రాజూజా గండీడ్ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ జంగం వీరన్న ప్రారంభించగా, ఉప సర్పంచ్ రాములు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ జంగం వీరన్న మాట్లాడుతూ రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా విక్రయించి కనీస మద్దతు ధర (మీరా) పొందాలని సూచించారు. ప్రైవేట్ దళారులను నమ్మి మోసపోకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రాలను పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమోజీ మరియు వెంకటేష్ కోఫ్లీ.మాట్లాడుతూ రైతుల ప్రయోజనాల కోసం ఇటువంటి కేంద్రాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. అలాగే దిగంబర్ రావు, గొల్ల సాయన్న తదితర నాయకులు కూడా రైతులకు అవగాహన కల్పిస్తూ తమ మద్దతు తెలిపారు.ఈ కార్యక్రమంలో చాకలి బాలయ్య, పల్లె నర్సప్ప, గంగి దస్తయ్య, జోగు బాలయ్య, వడ్డే కృష్ణయ్య, సున్నల పెంటప్ప, గొల్ల నాగయ్య, వడ్డే వెంకటేష్, గొల్ల వెంకటయ్య, చాకలి దశరథ్, పల్లె నర్సింలు, శివ్వని అంజిలయ్య, గొల్ల శంకరయ్య, ఈడిగి శ్రీనివాస్, కుప్పగిరి చెన్నయ్య,



ఎంకేపల్లి శ్రీను, కటికే రమేష్, నగరపు రాజు, ఈటే రాజు, సానెం వెంకటయ్య, వడ్ల భీమయ్య, సాయి నాథ్ గౌడ్ మరియు సెంటర్ ఇన్‌ఛార్జ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో హాజరై కేంద్ర ప్రారంభాన్ని స్వాగతించారు. ఈ కేంద్రం ద్వారా రైతులకు సమయానికి చెల్లింపులు అందేలా చర్యలు తీసుకుంటామని నిర్వాహకులు హామీ ఇచ్చారు. రైతుల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా ప్రభుత్వం చేపట్టిన ఈ చర్యలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ

## డీఈఓ ను అభినందించిన ఉపాధ్యాయ జేఏసీ

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

పదోతరగతి ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో నాగర్కర్నూల్ జిల్లా ద్వితీయ స్థానంలో రావడం లో విశేష కృషి చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్ ను జిల్లా ఉపాధ్యాయ జే.ఏ.సీ సంఘం నాయకులు సన్మానించి అభినందనలు తెలియజేసారు.రమేష్ కుమార్ నాగర్ కర్నూల్ విద్యా శాఖను నిరంతరం అంకిత భావంతో పర్యవేక్షించడం,ఉపాధ్యాయులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి ఉత్తమ బోధన జరిగేలా చర్యలు తీసుకోవడం,ఉదయము సాయంత్రం ప్రత్యేక తరగతులు నిర్వహించడమే కాకుండా వారాంతపు,మాసాంతపు పరీక్షలు,రెండు గ్రాండ్ టెస్టులు నిర్వహించి ఫలితాలను సమీక్షించి వెనకబడిన విద్యార్థులకు సూచనలు ఇవ్వడం వల్లనే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని జేఏసీ అధ్యక్షులు డి.సత్యనారాయణ రెడ్డి,కార్యదర్శి శ్రీధర్,కార్యనిర్వాహక కార్యదర్శి విజయ్ కుమార్ హర్షం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో కో–చైర్మన్ గుడిపల్లి నిరంజన్,జిహెచ్ఎం వెంకటరమణ, వెంకటయ్య,రవీందర్,సాయి రెడ్డి,జిహెచ్ఎం తిరుపతయ్య,బాలు,సామ రమేష్,మహేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు వద్ద కొనుగోలు కేంద్రాల ప్రారంభం

మహమ్మాదాబాద్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి ) పరిగి ఎమ్మెల్యే ఆదేశాల మేరకు మహమ్మాదాబాద్ మండలంలో పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మండలంలోని చౌదరిపల్లి పెద్ద తాండా, నంచర్ల గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు నిర్వహించారు.చౌదరిపల్లి పెద్ద తాండాలో బుజ్జి బాయి, కాట్ రావత్ లక్ష్మి బాయి, నంచర్ల గ్రామంలో సోప్పరి భాగ్యలక్ష్మి నిర్మించిన ఇళ్లను ప్రారంభించారు. ఇదే సందర్భంలో చౌదరిపల్లి పెద్ద తాండా గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగంపేట్, మొకర్లాబాద్ గ్రామాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను వినియోగించుకుని లబ్ది పొందాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కే ఎం నారాయణ, మాజీ ఎంపీపీ శాంతి రంగ్యా, మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు జె రాంలాల్, ఆయా గ్రామాల సర్పంచులు, కో–ఆప్షన్ సభ్యులు, రైతులు, మహిళా సమాఖ్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# పదోతరగతి ఫలితాల్లో జిల్లా టాపర్ గా సిఎన్‌ఆర్‌విద్యార్థిని డి.వాన్ మై

**–అభినందించిన జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పాటిల్**



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

బుధవారం వెలువడిన 2026 పదో తరగతి ఫలితాలలో మరో మారు నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సి.ఎన్.ఆర్ పాఠశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.జిల్లా టాపర్ గా నిలిచిన డి.వాన్ మై 589 /600,అదేవిధంగా 570 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులు డి. సృజన్,డి.అఖిల,వెంకటాఅక్షయ,శివశంకరవరప్రసాద్ లను జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ పటేల్ ప్రత్యేకంగా అభినందించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదల క్రమశిక్షణతో చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలని వన్మయ్ వంటి టాపర్లు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తారని భవిష్యత్తులో మరింత ఉన్నత విద్యలో రాణించాలని కలెక్టర్ విద్యార్థులను ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు భాస్కర్ రావు,చంద్రకళ, యాజమాన్యం సయ్యద్ ఫసియొద్దిన్,వెంకటేశ్వర్‌రావు,పాఠశాల ప్రిన్సిపల్ హాజీరా,సిబ్బంది శ్రీకాంత్ భార్గవి,విద్యార్థులను పాల్గొన్నారు.

## పాలెం ఆప్తాలమిక్ అధికారి వెంకటస్వామి పదవి విరమణ



**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

బిజినపల్లి మండల పరిధిలోని పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవి విరమణ పొందిన ఆప్తాలమిక్ అధికారి వీరమల్ల వెంకటస్వామి కి గురువారం వైద్యాధికారి డాక్టర్.ప్రియాంక పదవి విరమణ ధ్రువపత్రం అందజేశారు.ఈ సందర్భంగా గత 38 సంవత్సరాలుగా కంటి విభాగంలో చేసిన సేవలను పలువురు కొనియాడారు.వెంకటస్వామి వీపనగండ్లలో ఉద్యోగం పొంది చివరగా పాలెంలో పదవి విరమణ పొందడం ఆయనను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి శేష జీవితం ఆరోగ్యంగా,ఐశ్వర్యంగా,కుటుంబ సమేతంగా జీవించాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.సత్యలక్ష్మి,పారామెడికల్ అధికారి వెంకటయ్య,హెడ్ నర్స్ ఎలీషా,పర్యవేక్షకులు కే.సుజాత,సిబ్బంది వెంకటేష్,మధు,చందు,లక్ష్మమ్మ పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా నూతన కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన హేమంత్ కేశవ్ పాటిల్‌ని గురువారం ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర్ రెడ్డి,ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# పౌర హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

## అంటరానితనం లేని సమాజం కోసం కలిసి కట్టుగా కృషి చేయాలి: అధికారులు

**చిన్నంబావి ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

సమాజంలో ప్రతి ఒక్కరూ సమానత్వంతో జీవించినప్పుడే రాజ్యాంగ ఆశయాలు నెరవేరుతాయని మండల తహసీల్దార్ శ్రీనివాసులు పేర్కొన్నారు. చిన్నంబావి మండల పరిధిలోని చెల్లెపాడు గ్రామంలో గురువారం గ్రామ పంచాయతీ భవనంలో నిర్వహించిన పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పౌర హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ సమానంగా జీవించే వాతావరణాన్ని ఏర్పరచుకోవాలని సూచించారు. అంటరానితనం వంటి సామాజిక రుగ్మతలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

మండల ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ... రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ప్రతి పౌరుడు గౌరవించాలని అన్నారు. అణగారిన వర్గాల పట్ల సానుభూతితో వ్యవహరించడం సమాజ అభివృద్ధికి ఎంతో అవసరమని తెలిపారు. ఎంపీఓ రామస్వామి మాట్లాడుతూ... చట్టాల పట్ల అవగాహన కలిగి



ఉండటం ద్వారానే హక్కుల రక్షణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సమాజంలో వివక్షలకు తావు లేకుండా అందరూ కలిసి ముందుకు సాగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసులు, ఎస్సై రామన్ గౌడ్, ఎంపీఓ రామస్వామి, పోలీస్, రెవెన్యూ, వివిధ శాఖల సిబ్బంది, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# మాది నిర్మాణం -- మీది విధ్వంసం"

- చెక్‌డ్యామ్ కూల్చివేత యత్నంపై ఆగ్రహ జ్వాలలు
- బసవాపూర్ ఘటనపై మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి తీవ్ర విమర్శలు

-- ఇసుక మాఫియాపై తక్షణ చర్యలకై డిమాండ్





దేవరకద్ర, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో ) దేవరకద్ర మండలం బసవాపూర్ గ్రామంలో చెక్‌డ్యామ్ కూల్చివేతకు యత్నించిన ఘటన తీవ్ర కలకలం రేపింది. "మాది నిర్మాణం -- మీది విధ్వంసం" అంటూ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి ఘాటుగా స్పందించారు. చెక్‌డ్యామ్‌లు జాతి సంపద అని పేర్కొంటూ, వాటిని ఇసుక కోసం కూల్చివేయడం ఎంత ఘోరమో అని ప్రశ్నించారు.

రైతులతో కలిసి ఘటనాస్థలాన్ని పరిశీలించిన ఆయన, ఆరు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన చెక్‌డ్యామ్‌ను ఇసుక మాఫియా ధ్వంసం చేయడానికి తెగబడటం దారుణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి చర్యలపై పోలీసులు, జిల్లా యంత్రాంగం వెంటనే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. తమ హయాంలో 36 చెక్‌డ్యామ్‌లు నిర్మించి దాదాపు 20 వేల ఎకరాలకు సాగునీరు అందించామని గుర్తుచేసిన ఆయన, ప్రస్తుతం కొందరు నాయకులు అక్రమ సంపాదన కోసం చెక్‌డ్యామ్‌లను కూడా కూల్చివేయడానికి వెనకాడడం లేదని విమర్శించారు. ఇసుక మాఫియా ఆగడాలకు అడ్డుకట్ట వేయకపోతే మరిన్ని చోట్ల ఇలాంటి ఘటనలు పునరావృతమవుతాయని హెచ్చరించారు. అర్ధరాత్రి హిటాచీ యంత్రాలతో చెక్‌డ్యామ్‌ను కూల్చివేయడానికి ప్రయత్నించడం వెనుక ఉన్నవారిపై విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడే నిర్మాణాలను రక్షించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు.

**రైతు మొగిలయ్య ధైర్యానికి అభినందనలు:**

అర్ధరాత్రి సమయంలో చెక్‌డ్యామ్ కూల్చివేతను గమనించి ధైర్యంగా ఎదిరించి అడ్డుకున్న రైతు మొగిలయ్యను మాజీ ఎమ్మెల్యే అభినందించారు. ప్రభుత్వ ఆస్తి, రైతులకు ఉపయోగపడే వనరులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. రైతులు ఎక్కడికక్కడ అప్రమత్తంగా ఉంటేనే ఇలాంటి అక్రమాలకు చెక్ పడుతుందని అన్నారు.

## జ్యువెలరీ షాపు ను ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో నల్లవెల్లి రోడ్ లో ఆకారపు కుమారస్వామి జ్యూవెలర్స్ షాప్ నుగురువారం ఎమ్మెల్యే డాక్టర్.కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మెన్ రమణ రావు,మునిసిపల్ వైస్ ఛైర్మెన్ బాదం రమేష్,టౌన్ ప్రెసిడెంట్ జక్క రాజు, కౌన్సిలర్ నిజాం,డీసీసీ కార్యదర్శి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.





## నేడు రామాలయంలో సత్యనారాయణ స్వామి వ్రతాలు

**నాగర్ కర్నూల్ : ఏప్రిల్ 30 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని రాంనగర్ కాలనీలో గల శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీ పరాభవ నామ సంవత్సరం వైశాఖ శుద్ధపౌర్ణమి సందర్భంగా నేడు (శుక్రవారం)
ఉ: 11 గంటలకు సామూహిక సత్యనారాయణ
స్వామి వ్రతాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు. వ్రతాలలో పాల్గొన్న భక్తులకు గోత్ర నామాలతో సంకల్పం చెప్పనున్నట్టు తెలిపారు.

అనంతరం భక్తులందరికీ వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలతో పాటు,రామాలయ అన్నప్రసాద కమిటీ వారిచే మధ్యాహ్నం ఒంటిగంటకు భక్తులకు సామూహిక అన్న ప్రసాద పంపిణీ ఉన్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

## వైద్య రంగానికి కొత్త వెలుగులు

- ఎస్ వి ఎస్ లో ఘనంగా గ్రాడ్యుయేషన్ వేడుకలు
- మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా ఎంబీబీఎస్, పీజీ విద్యార్థులకు పట్టాలు ప్రదానం



**మహబూబ్‌నగర్, ఏప్రిల్ 30 ( ప్రజా జ్యోతి బ్యూరో )**

మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ మరియు పీజీ పూర్తి చేసుకున్న విద్యార్థుల గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి విరసనోళ్ళ శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య వృత్తి అత్యంత సేవామూర్తమైనదని, భవిష్యత్ డాక్టర్లు తమ జ్ఞానాన్ని సమాజానికి అంకితం చేసి ప్రజల ఆరోగ్య రక్షణలో కీలక పాత్ర పోషించాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి సాధించిన ఈ విజయాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంటినెంటల్ హాస్పిటల్ ఛైర్మన్ డా. గురు ఎన్. రెడ్డి, ఎస్ వి ఎస్ మెడికల్ కళాశాల ఛైర్మన్ డా. ఎ. కనకరాజు, సీనియర్ ఆర్థోపెడిక్ కన్సల్టెంట్ ఉ జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డా. కృష్ణా రెడ్డి, రాం రెడ్డి, వెంకట్ రెడ్డి, డా. బి. హరిప్రసాద్ రెడ్డి పాల్గొని విద్యార్థులకు పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలుపుతూ, వారి సేవలు సమాజానికి మార్గదర్శకంగా నిలవాలని ఆకాంక్షించారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగి, గ్రాడ్యుయేట్లకు స్మరణీయంగా నిలిచింది.




